SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 34 | మంగళవారం, 23 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 34 | TUESDAY, JUNE 23, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |




## నటుడు చిరంజీవితో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు భేటీ

- మోడీ 12 పాలనపై పుస్తకాలు అందచేత

2

# మెట్రో ఫేజ్–2కు సానుకూలం

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌తో సిఎం రేవంత్‌డ్డి భేటీ
- మెట్రో రైల్ ఫేజ్–2 అనుమతులు, ఐఆర్‌ఎఫ్‌సి నిధుల విడుదలపైనా చర్చ
- ఐఆర్‌ఎఫ్‌సి రుణం త్వరగా వచ్చేలా చూడాలని విజ్ఞప్తి
- సిఎం, కేంద్రమంత్రి మధ్య మాటల యుద్ధం వేళ తాజా పరిణామాలతో ప్రాధాన్యత



న్యూఢిల్లీ, జూన్ 22: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైల్వేమంత్రితో రైల్ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్‌2 అనుమతులపై వారు చర్చించారు. ఐఆరఎఫ్‌సీ రుణ నిధుల విడుదలపైనా నేతలు సమీక్షించినట్లు సమాచారం. ఇటీవల కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రెలుకు ఐఆరఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ క్రమంలో తాజా సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ టేకోవర్, మెట్రో ఫేజ్ 2 విస్తరణ, ఐఆరఎఫ్‌సీ పెండింగ్ నిధులు గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య డైలాగ్ వార్ జరుగుతోన్న వేళ ఈ భేటీకి ప్రాధ్యానత సంతరించుకుంది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఇరువురు ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపించుకుంటున్నారు. కిషన్ రెడ్డి వల్లే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్ట్ ఆగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించగా.. తన వల్ల తెలంగాణకు రావాల్సిన ఏ ప్రాజెక్ట్ ఆగిపోలేదని కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అయితే, హైదరాబాద్ మెట్రో మిగతా 2లో..

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు సహకారం

- దేవరకద్ర డిఆరఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి
- కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సిఎం రేవంత్ భేటీ
- రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు

2 లో..



# కోచింగ్ సెంటర్‌లో ఘోర ప్రమాదం

## మంటలు చెలరేగి 15మంది మృతి

- ప్రాణాలు కాపాడుకునేందుకు భవనం పైనుంచి దూకిన పలువురికి తీవ్ర గాయాలు
- తక్షణ చర్యలకు దిగిన యూపీ సిఎం యోగి ఆధిత్యానాథ్
- ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భాంతి
- మృతుల కుటుంబాలకు రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

లక్నో, జూన్22: ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీగంజ్ జిల్లా పూర్నియా ప్రాంతంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కోచింగ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో లోపల ఉన్న విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ భవనంలో మిగతా 2లో..



## ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

- రైతుల ప్రయోజనాలు కాపాడి తీరుతాం
- నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష

2 లో..

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

- జిల్లాకో మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి అమలు
- ఏడాది కాలంలో 3.65 లక్షల పాస్‌బుక్‌ల జారీ
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, జూన్ 22 (వార్త వేదిక సూర్య):

రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సోమవార రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 3.65 లక్షల పాస్‌బుక్‌లు జారీ చేసినట్లు వెల్ల



డించారు. తంలో పాస్‌బుక్ కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులకు ముగింపు పలుకుతూ రైతు దరఖాస్తు చేసిన మిగతా 2లో..


# ప్రజాభద్రతే ప్రాధాన్యం

- ఆర్‌అండ్‌బి అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలి
- వరదల సమయంలో తక్షణ స్పందన కోసం సిద్ధం
- వరద ప్రాంతాల్లో అధికారులు పూర్తి అప్రమత్తత
- అత్యవసర పరిస్థితుల కోసం యంత్రాలు, సామగ్రిని సిద్ధం చేయాలి
- రెడ్ అలర్ట్ సమయంలో 24గంటల పాటు క్షేత్రస్థాయిలో ఉండాలి
- నష్టం జరిగిన 24 గంటల్లోపు పూర్తి నివేదికలు సమర్పించాలి
- రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్, జూన్ 22 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి రవాణా వ్యవస్థను నిరంతరం కొనసాగించడంతో పాటు, వరదల వల్ల రహదారులు, వంతెనలు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు సమీక్ష నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు..రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎసఓపీ)ను విడుదల చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇదివరకే తాను సవిక్షించిన అంశాల మేరకు ఆర్‌అండ్‌బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల ఆర్‌అండ్‌బి అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని మంత్రి సూచించారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షాకాలం ముగిసే వరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్ వరకు అన్ని స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. త్యవసర పరిస్థితులను.. ఎదుర్కొనేందుకు జేసీబీలు, ఎక్స్కవేటర్లు, టిప్పర్లు, డీ‘వాటరింగ్ పంపులు, ఇసుక సంచులు, కంకర, తారు, ఆర్‌సీసీ సామగ్రి, హెచ్‌డీపీఈ పైపులు తదితర అవసరమైన పరికరాలు, సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, ముంపు ప్రమాదం ఉన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, కట్టల బలహీన ప్రాంతాలను ముందుగానే గుర్తించి మిగతా 2లో..



# భువనగిరి కోటకు పూర్వ వైభవం

- టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తాం
- రోప్‌వే నిర్మించే అంశాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి



2 లో..

# ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సంక్షోభం

- ప్రజలను విస్మరించి పార్టీ పెద్దల కోసం పాలన
- బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

హనుమకొండ, జూన్22 (వార్త వేదిక సూర్య):

బీఆర్‌ఎస్ పాలనలో పేద ప్రజలను ఆదుకుంటే.. కాంగ్రెస్ నేతలు వారి పెద్దలను చూసుకుంటున్నారని, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్దాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమర్శించారు. మడికొండలో బీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదు, ఎసఐఆర్, సోషల్ విడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని మిగతా 2లో..





# ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

- సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం
- బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హనుమకొండ, జూన్22 (వార్త వేదిక సూర్య):

సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
23 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 34
Follow:

## ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

హైదరాబాద్, జూన్22 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ట్రిబ్యునల్, బోర్డులు, అంతర్రాష్ట్ర సమావేశాల్లో తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని చెప్పారు. చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్ని అయినా తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. తెలంగాణ రైతుల హక్కులు, సాగునీటి భద్రత కోసం ప్రభుత్వం అన్ని వేదికలపై పోరాడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. బీఆరఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని... అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రమంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు. 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు... అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామిలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏవి లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్దాలు తప్ప ఏవి లేవని మాజీ మంత్రి విమర్శించారు. ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం తప్పదని మొదటినుంచీ చెబుతున్నామని అన్నారు. వంద సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్.. రాష్ట్రానికి వంద పైసలైనా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే.. డబ్బుల సంచులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఎగొట్టి, యరియా కోసం లైన్‌లలో నిలబడే పరిస్థితికి రైతులను తీసుకొచ్చారన్నారు. 30 నెలల్లో వినాశనం జరిగిందని.. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఇబ్బంది పెట్టిన ప్రతీ ఒక్కరికీ సమాధానం ఇస్తా

వరంగల్, జూన్22 (వార్త వేదిక సూర్య):

వచ్చే ఐదేళ్లు ఎవ్వరినీ మరచిపోమని, సిఎం చిట్టి నాయుడును అస్సలు వదిలిపెట్టమని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గ బీఆరఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌తోపాటు నియోజకవర్గానికి చెందిన నేతలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని మర్చిపోం.. మనవిద కేసులు పెట్టినోడిని మరిచిపోం. మనతో నిలబడినోళ్లను కూడా మరిచిపోమన్నారు. తప్పకుండా చెప్తున్నా.. నేను కేసీఆర్ సారంతా మంచోన్నైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది.. పక్కా విడిచిపెట్ట. రిటైరైనా పారిపోయినా సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. ఎవడెవడైతే మా కార్యకర్తలను సతాయించిండో ఒక్కొక్కడిని వెతికి తెచ్చి వి ముందట నిలబెట్టే బాధ్యత నాది.. వదిలిపెట్టే సమస్యే లేదన్నారు.

# మెట్రో ఫేజ్–2కు సానుకూలం

(మొదటి పేజీ తరువాయి)



ప్రాజెక్ట్ ఫేజ్ 2 అనుమతులు, పెండింగ్ నిధులపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ అరేంజ్ చేయాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. సీఎం అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన కిషన్ రెడ్డి.. సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ సెట్ చేశారు. ఈ సమావేశంలో ఆయన కూడా పాల్గొన్నారు. ఉప్పు నిప్పులా ఉన్న ఇద్దరు నేతలు ఒకే గదిలో కూర్చొని చర్చించడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం**

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర మంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎమఆర్‌వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్నారు.

## ఒకే ఇంట్లో నలుగురు అనుమానాస్పద మృతి

- భార్యాభర్తలతో పాటు, మరో ఇద్దరి మృతదేహాలుగా గుర్తింపు

నల్లగొండ, జూన్ 22 (వార్త వేదిక సూర్య):

నల్లగొండ పట్టణంలోని తెలంగాణ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో నలుగురు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. మృతుల్లో భార్యాభర్తలు సుల్తాన్, హసీనా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు ఇంకా తెలియరాలేదు. నల్లగొండ ప్రకాశం బజార్‌లో సుల్తాన్ బ్యాగుల వ్యాపారం నిర్వహిస్తుండగా, హసీనా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటన ఆత్మహత్యా? లేక హత్యా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో నలుగురు మృతిచెందడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటనా స్థలం నుంచి ఆధారాలను సేకరిస్తున్న పోలీసులు, మృతుల బంధువులు, స్థానికులను విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## బ్రిటన్‌లో మరోసారి రాజకీయ అస్థిరత

దేశ ప్రధాని కీర్ స్టార్మర్ పదవికి రాజీనామా

లండన్, జూన్ 22 (వార్త వేదిక సూర్య):

బ్రిటన్‌లో మరోసారి రాజకీయ అస్థిరత నెలకొంది. ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్ తన పదవికి రాజీనామా చేశారు. లేబర్ పార్టీ ఒత్తిడి వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పదవిలో ఉన్నంత కాలం విలువలకు కట్టుబడి పని చేసినట్లు తెలిపారు. తాజా పరిణామంతో బ్రిటన్‌లో దశాబ్ద కాలంలో తమ పదవులకు రాజీనామా చేసిన ప్రధానుల సంఖ్య ఆరుకి చేరింది. కీర్ స్టార్మర్ 2024లో బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎన్నికల్లో లేబర్ పార్టీ పేలవమైన ప్రదర్శన మాత్రమే ఇవ్వడం, మేకర్‌ఫీల్డ్ పార్లమెంటరీ ఉపఎన్నికలో బర్న్‌హామ్ ఘన విజయం సాధించడంతో స్టార్మర్ నాయకత్వంపై ప్రశ్నలు వస్తున్నాయి. ఎప్‌స్టీన్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న తన స్నేహితుడు పీటర్ మాండెల్సన్‌ను అమెరికాలో యకే రాయబారిగా నియమించాలనే స్టార్మర్ నిర్ణయంపైనా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాను ప్రధాని పదవి నుంచి వైదొలగాలని సహచర మంత్రులతోపాటు సొంత పార్టీ ఎంపీల నుంచి ఆయనపై ఒత్తిడి పెరిగింది. అయినప్పటికీ తాను పదవి నుంచి వైదొలిగే ప్రసక్తే లేదని వాదిస్తూ వచ్చిన స్టార్మర్.. తాజాగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. మరోవైపు, బ్రిటన్ ప్రధానిగా కీర్ స్టార్మర్ రాజీనామా చేస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం సోషల్ విడియా వేదికగా ప్రకటించారు. వలసలు, ఇంధన విధానాల్లో వైఫల్యాలే అందుకు కారణమని తన పోస్టులో పేర్కొన్నారు.

# ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. వినాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ వినాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎసఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో వినాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆరఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆరఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళ్తున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. వినాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆరఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# నటుడు చిరంజీవితో బిజెపి చీఫ్ రాంచందర్‌రావు భేటీ

హైదరాబాద్, జూన్22 (వార్త వేదిక సూర్య):

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ విడియాలో వైరల్ కావడంతో రాజకీయ, సినీ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. గత కొన్నేళ్లుగా ప్రత్యక్ష రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ సినిమాలపైనే దృష్టి సారించిన చిరంజీవిని బీజేపీ కీలక నేత కలవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటనే అంశంపై పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 'మహాజన సంపర్క్ అభియాన' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సంస్కరణలను వివిధ రంగాల ప్రముఖులకు వివరించే ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగానే రామచందర్ రావు చిరంజీవిని కలిసి మోదీ ప్రభుత్వ పనితీరుకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాలు, ప్రచార పత్రాలను అందజేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, సామాజిక రంగాల్లో జరిగిన మార్పులపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అధికారికంగా ఇది మర్యాదపూర్వక భేటీగా చెబుతున్నప్పటికీ, రాజకీయ వర్గాల్లో మాత్రం పలు విశ్లేషణలు కొనసాగుతున్నాయి. గతంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన చిరంజీవి, అనంతరం ఆ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాల్లో బిజీ అయిన ఆయన మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వస్తారా? అనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. ముఖ్యంగా బీజేపీతో ఆయన సాన్నిహిత్యం పెరుగుతుందా అనే అంశంపై కూడా చర్చ జరుగుతోంది. చిరంజీవి తమ్ముడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్‌కు బీజేపీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో చిరంజీవి'బీజేపీ భేటీకి మరింత ప్రాధాన్యం ఏర్పడింది. అయితే ఈ సమావేశం కేవలం మర్యాదపూర్వకంగానే జరిగిందా? లేక భవిష్యత్ రాజకీయ సవికరణాలకు సంకేతమా? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే పాస్‌బుక్ అందేవిధంగా వ్యవస్థను పారదర్శకంగా, వేగవంతంగా రూపొందించామని చెప్పా రు. రైతు ఒక్కసారి దరఖాస్తు చేస్తే తిరిగి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సేవలు అందేలా చూడాలని స్ప ష్టం చేశారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూముల క్రయవిక్ర యాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జతచే సే నిబంధనను ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఐదు మండలాల్లో పరిస్థితులను మంత్రి గారు సమీక్షించారు. ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు వివరించగా, అక్కడి అనుభవాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే రెండో దశలో ప్రతి జిల్లాకు ఒక మండలంలో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని మంత్రి గారు ఆదేశించారు. మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో, ఇప్పటివరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలియజేశారు. మిగిలిన దరఖాస్తులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీ పూర్తి చేయాలని, ఆ తర్వాత 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హులైన దరఖాస్తులను పరిష్కారించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. త ప్రభుత్వం సాదాబైనామా అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటి పరిష్కారానికి 2020 ఆర్వోఆర్ చట్టంలో సరైన నిబంధనలు లేకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తమ ప్రభుత్వం నిబంధనలను సవరించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిందని తెలిపారు.

## కోచింగ్ సెంటర్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

కోచింగ్ సెంటర్‌తో పాటు పలు దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఐదుగురు నుంచి ఏడుగురు విద్యార్థులు భవనం నుంచి దూకినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఎనిమిది రిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు భవనంలో చిక్కుకుపోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

**ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..**

అగ్నిప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ప్రకటించా రు. ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ రూ.50 వేల చొ ప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రమాద స్థ లాన్ని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంద ర్శించారు. అగ్నిప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు. ప్రమాదంలో కొంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మృతి చెందిన వారి కుటుంబా లకు సంతాపం ప్రకటించారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి నివేదిక అందించాలని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ), అదనపు ప్రధాన కార్యదర్శి (హోం) లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## భువనగిరి కోటకు పూర్వ వైభవం

యాదాద్రి భువనగిరి, జూన్22 (వార్త వేదిక సూర్య):

చరిత్ర కలిగిన పురాతన భువనగిరి ఖిల్లాకు పూర్వవైభవం తీసుకొస్తామని టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలి పారు. దీనికి పర్యాటక శోభ కల్పిస్తామని అన్నారు. సోమ వారం ఉదయం భువనగిరి ఖిల్లా పైకి రోప్ వే నిర్మించే స్థలాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫోర్ట్ రిస్టోరేషన్ చేసి చరి త్ర తెలిపేలా మ్యజియం ఏర్పాటు చేస్తామన్నారు. గంటకు మడు వందల మంది ప్రయాణికులు ఖిల్లా పైకి వెళ్లేలా రోప్ వే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట , భువనగిరి ఖిల్లా, కొలనుపాక సోమేశ్వర ఆలయం, స్వర్ణగిరి కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన టూరిజం శాఖను దేశంలో నంబర్ వన్‌గా గుర్తింపు తీసుకొస్తామని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో చారిత్రక కట్టడాలు ఉన్నాయన్నారు. వాటిని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసి వందలాది మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. నెలకు రెండు రోజులైనా టూరిజంకు సమయం కేటాయించాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యాటక స్థలాలకు వెళ్తే ప్రజల ఆలోచనా విధానం మారుతుందని... అనేక మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

## వర్షాకాలంలో ప్రజల భద్రతే ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రతి ప్రమాదకర ప్రాంతానికి ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ), తెలంగాణ డిజాస్టర్ ప్రివెన్షన్ అండ్ సేఫ్టీ పోర్టల్, తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,పోలీస్,రెవెన్యూ, ఇరిగేషన్,విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. భారీ వర్షా లు, వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని, వరద నీరు తగ్గిన వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నష్టం జరిగిన 24 గంటల్లోపు ఫోటోలు, జీపీఎస్ వివరాలతో నష్టం అంచనా నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యవసర పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఇంజినీర్లకు అప్పగించిన అధికారాల మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వరదల కారణంగా చేపట్టే పునరుద్ధరణ పనుల వ్యయాన్ని ఎస్‌డీఆరఎఫ్, ఎన్‌డీఆరఎఫ్, ఎస్‌డీఎంఎఫ్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు. వర్షపాతం తీవ్రతను బట్టి రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్,ఎల్లో,ఆరెంజ్, రెడ్ కలర్'కోడ్ ఆధారిత హెచ్చరిక వ్యవస్థను అమలు చేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వర్షపాతం నమోదయ్యే ఆరెంజ్ అలర్ట్ సమయంలో ఇఇలు క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండగా, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్ ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సెంటర్ కు ఈ వర్షా కాలంలో రోజువారీ పరిస్థితుల నివేదికలు తప్పనిసరిగా సమర్పించాలని, నష్టం జరగకపోయినా 'నిల్ రిపోర్ట్' ఇవ్వాలని ఆదేశించారు. ఫీల్డ్ సిబ్బందికి ప్రత్యేక అనుమతి లేకుండా సెలవులు మంజూరు చేయరాదని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.






## మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళకూడదు ఎస్సై

తుర్కపల్లి జూన్ 22 వార్తావేదిక సూర్య

తుర్కపల్లి లోని పడాల ముత్యాలు మెమోరియల్ పాఠశాలలో సామాజిక అవగాహన కార్యక్రమల లో భాగంగా సోమవారం ను పురస్కరించుకుని మన పాఠశాల లో స్థానిక మండలం లోని పోలీసు డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో పాఠశాల లో ని పిల్లల కు డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాల మీద అవగాహన కార్యక్రమశీ నిర్వహించి పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ పిల్లల కు మాదకద్రవ్యాల నష్టం ను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయుని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాట..

### బాబుల్‌రెడ్డి నగర్‌లో ప్రథమ్ సంస్థ అభ్యాస అంచనా కార్యక్రమం

రాజేంద్రనగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ) :




చిన్నారులలోని ప్రతిభను గుర్తించి, వారి విద్యా వికాసానికి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మహిళా శిశు సంక్షేమ శాఖ శేరిలింగంపల్లి ప్రాజెక్టు పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్‌లో బాబుల్‌రెడ్డి నగర్–2 అంగన్‌వాడీ కేంద్రంలో ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో అభ్యాస అంచనా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారుల భాషా నైపుణ్యాలు, గణిత సామర్థ్యాలు, ఆలోచనా శక్తి, అవగాహన స్థాయిలను వివిధ పద్ధతుల ద్వారా అంచనా వేశారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం అంతటా పిల్లలు చురుకుదనంతో పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ, చిన్నారుల అభ్యాస స్థాయిలను నిరంతరం పరిశీలించడం ద్వారా వారి అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. బాల్యంలోనే సరైన విద్యా పునాది ఏర్పడితే భవిష్యత్తులో వారు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని పేర్కొన్నారు. ప్రథమ్ సంస్థ మాస్టర్ ట్రైనర్ హిమ బిందు మాట్లాడుతూ, ప్రతి చిన్నారిలో ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి వెలికితీ యడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పిల్లల నేర్చుకునే సామర్థ్యాలను అంచనా వేసి, వారికి అవసరమైన విద్యా సహాయాన్ని అందించడం ద్వారా వారి భవిష్యత్తును మరింత మెరుగుపరచవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్లు అనిత, వృద్ధి, లక్ష్మి, రత్న, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల సందడి

- మొత్తం 82 మంది విద్యార్థుల నూతన ప్రవేశాలు
- ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచాలి: ప్రధానోపాధ్యాయిని అనిత

రాజేంద్రనగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ) :



అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతన ప్రవేశాల (అడ్మిషన్ల) సందడి నెలకొంది. ఈ విద్యాసంవత్సరానికి గాను ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో మొదట చేరిన 10 మందితో పాటు, మిగతా తరగతుల్లో మరో 72 మంది.. మొత్తంగా 82 మంది విద్యార్థులు నూతనంగా ప్రవేశాలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనిత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను పెద్ద సంఖ్యలో చేర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులు ప్రవేశాలు పొందేలా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్ కుమార్, విజయేశ్వరి, భారతి, జ్యోతి, అయ్యమ్మ, ఆశియా పాల్గొన్నారు.

# కాంటాక్ట్ విధానం రద్దు చేయాలి కార్మికులను పర్మినెంట్ చేయాలి

### దాసరి పాండు
### తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి

యాదాద్రి భువనగిరి జూన్ 22 వార్తా వేదిక సూర్య

రాష్ట్ర ప్రభుత్వం కాంటాక్ట్ విధానం రద్దు చేసి మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు అన్నారు

ఈ రోజున సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని ఏళ్ల తరబడిగా మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులుగా మున్సిపల్ పట్టణాలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేముందు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి కనీస వేతనాలు కార్మిక చట్టాలు సౌకర్యాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్




లాంటి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారు అట్టడుగు కులాలకు సంబంధించిన కులాలకు సంబంధించిన ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ మైనార్టీ కులాలకు సంబంధించిన వారు పనిచేస్తున్నారని ప్రతిరోజు లేవగానే గ్రామ ప్రజలు భక్తి పేరుతో దేవాలయాలు వెళ్లి ప్రార్థనలు చేస్తున్నారు కానీ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు లేవగానే గ్రామ కోడళ్ళ వద్ద ప్రజలు తమ ఆరోగ్యాల కోసం మూఢనమ్మకాలతో నిమ్మకాయలు మిరపకాయలు వేసి తిప్పేసిన వాటిని కూడా శుభ్రం చేస్తూ ప్రజలను కాపాడుతున్నారని ఇలాంటి కార్మికుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి చిత్తశుద్ధి లేదని వెంటనే అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని రెగ్యులర్ గా వేతనాలు ఇవ్వాలని బెనిఫిట్స్ ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి రుణ సౌకర్యం కల్పించాలని యూనిఫాం పనిముట్లు అధికారుల వేధింపులు ఆపాలని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన లేనియెడల కార్మికులను సమీకరించిన ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మాయ కృష్ణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రామచందర్ ఎల్లయ్య రవి కొండయ్య బిక్షపతి లక్ష్మమ్మ లింగమ్మ శోభ రోజా శ్యామల యాదమ్మ వరమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# విశాల భారతి హై స్కూల్‌లో యోగా దినోత్సవం

చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య

విశాల భారతి హై స్కూల్ చౌటుప్పల్ లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని అన్నారు. యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం మరియు క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. నేటి ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని సూచించారు.

యోగ గురువు ఆచార్య బాలకృష్ణ అష్టాంగ యోగా నియమాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇవి కేవలం శారీరక వ్యాయామాలు మాత్రమే కావని, సంపూర్ణ జీవన విధానమని పేర్కొన్నారు. మహర్షి పతంజలి అందించిన ఈ అష్టాంగ మార్గం మనిషిని శారీరకంగా, మానసికంగా మరియు ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేరుస్తుందని ఆయన వివరించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, యోగా విద్యార్థులలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మరియు మానసిక స్థైర్యాన్ని పెంచడంలో




ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యతో పాటు యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను కూడా పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో యోగా గురువు బాలకృష్ణ, యోగా ఇన్‌స్ట్రక్టర్ ఝాన్సీ ఆధ్వర్యంలో విద్యార్థులు సూర్య నమస్కారాలు, ప్రాణాయామం మరియు పలు యోగా ఆసనాలను ప్రదర్శించారు. యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వారు వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, బి.ఎడ్. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అందరూ సంకల్పించారు.



## విద్య హక్కా..? దోపిడీనా..?

- తెలంగాణ విద్యా వ్యవస్థపై డా. అవ్వారు వేణు కుమార్ తీవ్ర ఆగ్రహం

ప్రైవేట్ కళాశాలల్లో లక్షల్లో, కోట్లలో ఫీజుల వసూళ్లు!

- పెండింగ్ స్కాలర్షిప్లతో చదువులకు దూరమవుతున్న వెనుకబడిన వర్గాల విద్యార్థులు.
- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో ప్రతిభావంతులకు తీవ్ర అన్యాయం.

రాజేంద్రనగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణలో విద్య హక్కుగా కాకుండా ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండే వ్యవస్థగా మారిందని 42 శాతం బీసీ రిజర్వేషన్ పోరాట కమిటీ అధ్యక్షుడు డా. అవ్వారు వేణు కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర విద్యా విధానాలపై ఘాటు విమర్శలు చేశారు. ప్రైవేట్ కళాశాలలు లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతోచెలగాటమాడుతున్నాయని ఆయన ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందాల్సిన వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మందివిద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డేటా ఆధారం లేకుండా అమలు చేస్తున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కారణంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, ప్రతిభ ఉన్న విద్యార్థులు కూడా అవకాశాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ఇప్పుడు ర్యాంక్ కంటే డబ్బుకే విలువ పెరిగింది. పేద విద్యార్థి డాక్టర్ లేదా ఇంజనీర్ కావాలంటే కోటి రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది విద్యా వ్యవస్థకు మచ్చ" అని డా. వేణు కుమార్ మండిపడ్డారు. ఫీజు దోపిడీని అరికట్టేందుకు కఠిన చట్టాలు తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ కళాశాలల్లో పూర్తిస్థాయి ఉచిత విద్యను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే విద్యార్థులు, నిరుద్యోగ యువత, తల్లిదండ్రులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత విద్యా హక్కు ఉద్యమం చేపడతామని డా. అవ్వారు వేణు కుమార్ హెచ్చరించారు.

# ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణకు ఎమ్మెల్యేకు వినతిపత్రం



చౌటుప్పల్ జూన్ 22 వార్తావేదిక సూర్య

చౌటుప్పల్ మండల ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు బొమ్మకంటి కిషోర్ ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం కలిసి ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం మరియు స్థానిక సంస్థల బలోపేతానికి సంబంధించిన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఇటీవల కొన్ని సోషల్ మీడియా వేదికలు మరియు టెలివిజన్ ఛానళ్లలో ఉప సర్పంచ్‌ల చెక్కు సంతకం (జష్ట్రవనబవ ౹ాశీషవతీ) అధికారాలను రద్దు చేయనున్నట్లు వస్తున్న వార్తలపై ఉప సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్‌లకు ప్రస్తుతం ఉన్న హక్కులు, అధికారాలను యథాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యేను కోరారు.

అదేవిధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులకు గౌరవప్రదమైన నెలవారీ వేతనాలు ప్రభుత్వం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులుగా సేవలందిస్తున్న ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆర్థిక భద్రత కోసం తగిన గౌరవ వేతనాలు కల్పించాలని కోరారు.

ఈ అంశాలపై స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం స్థాయిలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల సురేందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బాతరాజు ధనుంజయ్, మండల ప్రధాన కార్యదర్శి బోయే సదానందం, అలాగే మండలంలోని ఉప సర్పంచ్‌లు ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సత్యం, చిన్నం బాలరాజు, ఉప్పునూతల నరసింహ, పెరుమాండ్ల లింగస్వామి, ప్రభాకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలి: కామన్ ప్లాట్‌ఫామ్ ఎన్జీవో వినతి

రాజేంద్రనగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ) :



రంగారెడ్డి జిల్లాలోని పెట్రోల్ బంకులు, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు, రేషన్ దుకాణాల్లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ, పారదర్శకత మరియు ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను బలోపేతం చేయాలని కామన్ ప్లాట్‌ఫామ్ (ఎన్జీవో) ప్రతినిధి క్రాంతి వర్మ కోరారు. ఈ మేరకు సరూర్‌నగర్ సర్కిల్–3 అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ వి. పుల్లయ్యకు, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా కలెక్టర్, లీగల్ మెట్రాలజీ శాఖ కంట్రోలర్ మరియు పౌర సరఫరాల శాఖ కమిషనర్‌లకు వినతిపత్రం సమర్పించారు. పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల హక్కుల బోర్డులు, ఉచిత సేవల వివరాలు, ఫిర్యాదు వ్యవస్థ సమాచారాన్ని తప్పనిసరిగా ప్రదర్శించాలని కోరారు. ఎల్పీజీ గ్యాస్ డోర్ డెలివరీ పేరుతో అదనపు వసూళ్లను పూర్తిగా అరికట్టి, ప్రతి ఏజెన్సీ వద్ద స్పష్టమైన సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రేషన్ షాపుల్లో ధరల జాబితా, స్టాక్ వివరాలు, కోటా సమాచారం, వినియోగదారుల హక్కులను ప్రదర్శించడంతో పాటు తక్కువ తూకం, అక్రమ వసూళ్లు, సరుకుల నిరాకరణ వంటి చర్యలను అడ్డుకోవాలని కోరారు. ప్రతి పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీ, రేషన్ షాపులో కంప్లైంట్ బాక్సులు, ఫిర్యాదు నంబర్లతో కూడిన ప్రజా ఫిర్యాదు బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే వ్యవస్థను అమలు చేయాలని కోరారు. ప్రజల హక్కుల పరిరక్షణ ప్రభుత్వ అధికారుల బాధ్యత అని పేర్కొంటూ జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని క్రాంతి వర్మ విజ్ఞప్తి చేశారు.

# ‘ఇందిరమ్మ చీరల’ పంపిణీ

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్
- మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: మహిళా కమిషన్ సభ్యురాలు సదాలక్ష్మి

రాజేంద్రనగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ) :

మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని స్వయం సహాయక సంఘాల (ఐకేపీ) మహిళలకు ‘ఇందిరమ్మ చీరల పంపిణీ’ కార్యక్రమం రాయల్ హయత్ కన్వెన్షన్‌లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే.. మహిళా కమిషన్ సభ్యురాలు ఎ. సదాలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాల



ఎ. సదాలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళల భద్రత, సంక్షేమం కోసం అనేక చట్టాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి మున్సిపల్ శాఖ తరఫున పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఉత్సవంలో డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్లు యుగంధర్ రెడ్డి, స్వాతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు లక్ష్మణ్, విజయ్, విజయేందర్, ఉపేందర్, రేణుకతో పాటు రిసోర్స్ పర్సన్స్, ఆర్పీలు మరియు రాజేంద్రనగర్, అత్తాపూర్ పరిసర ప్రాంతాల నుంచి స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పెన్షన్లు, తక్షణమే మంజూరు చేయాలి : మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, జూన్ 22(వార్త వేదిక సూర్య)

మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ఈరోజు లోయర్ ట్యాంక్ బండ్‌లోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెన్షన్ దరఖాస్తు ఫారాలను తహశీల్దార్ ను వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వృద్ధులు, ఒంటరి మహిళలు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరం కాలంగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటి వరకు పెన్షన్లు మంజూరు కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఒంటరి మహిళ పెన్షన్ కోసం ఆధార్ కార్డు, భర్త మరణ ధృవపత్రం, కరెంట్ బిల్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు సమర్పించాలని తెలిపారు. అలాగే వృద్ధాప్య పెన్షన్ కోసం ఆధార్ కార్డు, కరెంట్ బిల్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ భూములు ప్రవేట్ వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రానా ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
జూన్ 23, 2026
సంపుటి : 2 సంచిక : 34
Follow:



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

### - ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ సీనియర్ నాయకులు మొండ్ర కొమురయ్య

రాజేంద్రనగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ) :

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగాలని బీజేపీ సీనియర్ నాయకులు మొండ్ర కొమురయ్య పిలుపునిచ్చారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌గూడలో సోమవారం స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌పీ రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు మొండ్ర కొమురయ్య ముఖ్యఅతిథిగా హాజరై, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమం మహిళలకు కొంత ఆర్థిక ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమైక్య లీడర్ కె.వాణి, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా మంద జగన్

సికింద్రాబాద్, జూన్ 22(వార్త వేదిక సూర్య)



సికింద్రాబాద్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా మంద జగన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కు దేవదాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మంద జగన్ మాట్లాడుతూ... సంఘ నియామకాలకు ఎల్లపుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సంఘ నుంచి ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్, జనరల్ సెక్రెటరీ కళ్లేపల్లి రాజు, ఆడెపు రవి తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ పలు సంఘాల ప్రతినిధులు అంకం శ్రీకాంత్, వేముల రాజు, మంద ఈశ్వర్, గబ్బెట రాజు తదితరులున్నారు

## మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

### తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 22 (వార్త వేదిక సూర్య) :



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి కానుక -- ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం కేపీహెచ్‌బీ కాలనీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, గ్యాస్ సిలిండర్, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులను మహిళలకే కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి,పిడికిటి గోపాల్ చౌదరి, కిలారు శ్రీనివాస్, బాబు, రంగమోహన్, రజిత, కల్పన, వాణి, సుజాత,వనజ, జ్యోతి, రజిని, మైఖేల్,బాబ్జి, రమణ, వాసు, బొచ్చు మల్లీ, తమ్మినేని ప్రవీణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్

సికింద్రాబాద్, జూన్ 22(వార్త వేదిక సూర్య)

ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ రైస్ మిల్ లేన్ పలు ప్రాంతాల్లో పర్యటించి గడప గడపకు తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మురారి స్మితా కోటేష్ గౌడ్ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల హక్కుల పరిరక్షణలోనూ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం కావడానికి ఆమె అందిస్తున్న సేవలను స్థానికులు అభినందిస్తున్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు తొలిమెట్టు అంగన్‌వాడీ కేంద్రాలు: ఎస్. వెంకటేష్

### - ఘనంగా 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' కార్యక్రమం

### - చిన్నారులకు అక్షరాభ్యాసం, ఉచిత సామాగ్రి పంపిణీ



రాజేంద్రనగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ) :

చిన్నారుల విద్యాభివృద్ధికి మరియు ఉజ్వల భవిష్యత్తుకు అంగన్‌వాడీ కేంద్రాలే తొలిమెట్టు అని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం, శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ - మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్ పరిధిలోని మార్కండేయ నగర్-1 (వడ్డెర బస్తీ), ఆదర్శనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో "అక్షరాభ్యాసం", "అమ్మ మాట - అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులకు సాంప్రదాయ బద్ధంగా అక్షరాభ్యాసం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ.. బాల్యంలోనే పిల్లలకు మంచి సంస్కారం, విద్యాబుద్ధులు నేర్పించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఉచిత యూనిఫారాలు పంపిణీ చేశారు. అలాగే దాతల సహకారంతో సేకరించిన పలకలు, చాక్‌పీసులు, చాపలు, నీటి బిందెలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అంగన్‌వాడీ కేంద్రానికి, పిల్లలకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పద్మజా, రూప, అంగన్‌వాడీ టీచర్ జంపుల సంగీత, సహాయకురాలు జయమ్మ పాల్గొన్నారు. అలాగే కేంద్రానికి అవసరమైన పలకలు, చాప, బిందెలను సమకూర్చిన దాత, స్థానిక నాయకులు జంపుల భాగవాన్ దాస్, ఉపల్ శ్రీను (కురుమ), మల్లేష్, వెంకటయ్య, కృష్ణ, రవి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి కార్యాలయంలో ప్రజావాణి



### - నిలిచిపోయిన అభివృద్ధి పనులపై సమీక్ష

సికింద్రాబాద్, జూన్ 22(వార్త వేదిక సూర్య)

ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సైనిక్పురి జలమండలి కార్యాలయంలో మల్కాజిగిరి సెక్షన్ జీఎం సునీల్, డిజిఎం కృష్ణమాచార్య, పూర్వ డీజీఎం విద్యాసాగర్ మరియు మొండా డివిజన్ మేనేజర్ మనోహర్‌తో కలిసి డివిజన్‌లో నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులపై మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తో కలిసి చర్చించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గత ఎనిమిది నెలల క్రితం కార్పొరేటర్ బడ్జెట్‌లో ప్రతిపాదించిన లక్ష్మయ్య దొడ్డి, జీఎన్ పాయింట్, సెకండ్ బజార్ డ్రైనేజీ పనులకు ఇప్పటికీ శాంక్షన్ రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసీ నుండి ఎంఎంసీకి డివిజన్ మార్పు కారణంగా డేటా, శాంక్షన్, ట్రాన్స్ఫర్ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని అధికారులు వివరించారు.

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే శాంక్షన్, వర్క్ ఆర్డర్లు, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే రైల్ నిలయం నుండి అంబేద్కర్ నగర్ మీదుగా టీచర్స్ కాలనీకి వెళ్లే డ్రైనేజ్ పైపులైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని,

స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అల్లాడి పెంటయ్య నగర్ మరియు కుమ్మరిగూడలో సీసీ రోడ్ల కోసం తవ్విన తర్వాత పైప్లైన్లు దెబ్బతినడంతో పనులు నిలిచిపోయాయని, వాటిపై కూడా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని పనులకు తక్షణంగా వర్క్ ఆర్డర్లు జారీ చేసి వేగంగా ప్రారంభించాలని స్పష్టంగా సూచించారు.

# సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తే సహించం: కూన శ్రీశైలం గౌడ్

హైదరాబాద్, గాంధీ భవన్:జూన్ 22 (వార్త వేదిక సూర్య)

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఎమ్మెల్యే కేపీ వివేకానందపై తీవ్ర విమర్శలు గుప్పించారు. భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే వివేకానంద అని ఆరోపించారు.
సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై ఎమ్మెల్యే వివేక్ మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కుత్బుల్లాపూర్‌లో తిరగనివ్వబోమని హెచ్చరించారు.
టిడిపిలో గెలిచి అదే పార్టీని బేరం పెట్టిన వ్యక్తి వివేక్ అని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీ మినహా దాదాపు అన్ని పార్టీలను ఆయన మార్చారని అన్నారు. టీడీపీలో చేరి ఆ పార్టీని కూడా నిండా ముంచేశారని ఆరోపించారు.
వివేకానంద దొంగచాటుగా గెలిచిన ఎమ్మెల్యే అని, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో వేలాది ఇళ్లను పేదలకు అందించామని, కానీ వివేక్ పాలనలో అభివృద్ధి కనిపించలేదన్నారు.
కుత్బుల్లాపూర్‌లోని ప్రభుత్వ భూములను కేటీఆర్, హరీష్ రావులకు అమ్మించిన ఘనత వివేక్ కే దక్కుతుందని ఆరోపించారు. అలాగే మైనంపల్లి హనుమంతరావు గురించి మాట్లాడే స్థాయి కూడా వివేక్ కు లేదని కూన శ్రీశైలం గౌడ్ వ్యాఖ్యానించారు.




తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 60 రేషన్ షాపులు, 200 మంది అంగన్‌వాడీ టీచర్లు, 200 మంది ఆయాలను ఉద్యోగాల్లో నియమించామని తెలిపారు. అలాగే రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇళ్ల పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చడంతో పాటు 25 వేల ఇళ్ల పట్టాలు అందించామని పేర్కొన్నారు. అదేవిధంగా 45 వేల రేషన్ కార్డులు మంజూరు చేయించామని, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు."నేను చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు ప్రజల ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మీరు కుత్బుల్లాపూర్‌కు ఏం చేశారో చెప్పండి. ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు నేను సిద్ధం" అని కూన శ్రీశైలం గౌడ్ సవాల్ చేశారు.

# నాగార్జున కాలనీలో విద్యుత్ సంక్షోభం



### మాజీ కార్పొరేటర్ చొరవతో పునరుద్ధరణ

### షార్ట్ సర్క్యూట్‌తో మంటలు..

### రాత్రికిరాత్రే సమస్య పరిష్కరించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

బాలానగర్, జూన్ 22 (వార్త వేదిక సూర్య) :

కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో విద్యుత్ స్తంభాలపై ఉన్న వైర్లలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో కాలనీలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయి, రాత్రి నుంచి ఉదయం వరకు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో సమస్య తీవ్రతను గమనించిన కాలనీ వాసులు వెంటనే మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే ఆయన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కాలనీలో నెలకొన్న విద్యుత్ అంతరాయాన్ని అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ విజ్ఞప్తికి స్పందించిన అధికారులు వెంటనే సిబ్బందిని పంపించి మరమ్మతు పనులు చేపట్టారు. పలు గంటల పాటు కొనసాగిన మరమ్మతుల అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి కాలనీ ప్రజలకు ఉపశమనం కల్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పాతబడిన విద్యుత్ వైర్ల కారణంగానే ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాత వైర్ల స్థానంలో నాణ్యమైన కొత్త కేబుళ్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. దీనిపై అధికారులు కూడా సానుకూలంగా స్పందించి త్వరలోనే కేబుల్ మార్పిడి పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సమస్య తలెత్తిన వెంటనే స్పందించి, అధికారులతో సమన్వయం చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధ రించడంలో కీలక పాత్ర పోషించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు సలావుద్దీన్, సుధాకర్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.






## పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వండి : మేడ్చల్ కలెక్టర్ కు విజ్ఞప్తి

కూకట్ పల్లి, జూన్ 22 (వార్త వేదిక సూర్య) :

జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి వారందరికీ అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా జర్నలిస్టుల ప్రతినిధుల బృందం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా అర్బన్ జిల్లా కావడం వల్ల ప్రధాన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రతి మండలంలో ఇద్దరు కంటే ఎక్కువ మంది విలేకరులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అక్రిడిటేషన్ జీవో 252 మేరకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ ఇచ్చే అవకాశం ఉండడంవల్ల ఇతరులు నష్టపోయే ప్రమాదం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా సంస్థల నుంచి ఇచ్చిన సిఫార్సు లేఖలలో పేర్లు కలిగి ఉండి జీవో మేరకు అర్హులు కాని వారిని గుర్తించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా జిల్లా జర్నలిస్టులందరికీ న్యాయం చేసిన వారు అవుతారని కలెక్టర్ ను కోరారు.

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్**

జిల్లాలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల అంశంలో అన్యాయం జరగకుండా చూస్తామని కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. జర్నలిస్టుల బృందం చేసిన విజ్ఞప్తి మేరకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి,
జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవిచంద్ర, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు రామారావు, రవీందర్, రామకృష్ణ, బాల్ రెడ్డి, సునీల్, శ్రీరాములు, రచ్చ శ్రీనివాస్, హనుమంత రెడ్డి, యూనియన్ జిల్లా నాయకులు భూపాల్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజల్ని మోసం చేసింది

### కెసిఆర్ హయాంలో నిరుపేదలకు లాటరీ పద్ధతి ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాం

### ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తిన ఊరుకునే ప్రసక్తే లేదు

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జూన్ 22 (వార్త వేదిక సూర్య) :



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తిన ఊరుకునే ప్రసక్తే లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లాకు సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేక్, మల్లారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు.. కలెక్టర్ మను చౌదరిని కలిసి అర్హులైన డబుల్ బెడ్ రూమ్ లు నిరుపేదలకు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి రెండున్నర సంవత్సరాలు కాలం గడిచిందని.. ఇప్పటికీ నగరంలో ఒక్క ఇల్లు అంటే ఒక్కటి కూడా నిర్మించలేదని, 420 హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిందని, తులం బంగారం, మహిళలకు 2500 ఇలా అనేక అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని ప్రజల పక్షాన ఉండాలని, దీనంతటిని కూడా ప్రతి ఒక్కరూ గమనిస్తూనే ఉన్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎంతో పారదర్శకంగా నిరుపేదలైన అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ పద్ధతి ద్వారా అందించామని.. మిగిలిన ఇళ్లను కాంగ్రెస్ తొత్తులకు కేటాయిస్తున్నారని.. ఎవరైతే అసలు లబ్ధిదారులు ఉన్నారో వారికి అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. కచ్చితంగా నిరు పేదలు ఎవరైతే ఉన్నారో అర్హులందరికీ డబుల్ బెడ్ రూములు కేటాయించాలని 20 లక్షలు ఇల్లు ఇచ్చి ఓట్లు అడుగుతామన్న కాంగ్రెస్ సర్కారు ఎక్కడ ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మేలుకోవాలని, అభివృద్ధికి, సంక్షేమ పథకాలకి ప్రజలకు ఎక్కడ ఇబ్బందున్నా కూడా ఊరుకునే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు.

## బాంబే కాలనీలో సమస్యల పరిశీలన

### ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం : అక్కెం రాఘవేందర్ యాదవ్

రాజేంద్రనగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ) :

బాంబే కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అక్కెం రాఘవేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ఎప్పుడైనా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి ముందుండి కృషి చేస్తానని రాఘవేందర్ యాదవ్ తెలిపారు. ప్రజలతో మమేకమై ప్రతి సమస్యను గుర్తించి, వాటి పరిష్కార దిశగా నిరంతరం పనిచేస్తున్నామని చెప్పారు.
కాలనీవాసులు మాట్లాడుతూ, ఏ సమస్య వచ్చినా ఒక ఫోన్ కాల్ చేస్తే వెంటనే స్పందిస్తూ తమకు అండగా నిలుస్తున్న నాయకుడు రాఘవేందర్ యాదవ్ అని పేర్కొన్నారు.




# దేవాలయ భూముల కబ్జాపై బీజేపీ ఆందోళన

**కొత్వాలగూడలో భూమిని పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి**

**- దేవాలయ భూములను కాపాడేందుకు ప్రజలతో కలిసి చివరి వరకు పోరాటం చేస్తాం**

రాజేంద్రనగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మున్సిపాలిటీ 119వ డివిజన్ కొత్వాలగూడ గ్రామంలో శ్రీ కట్టమైసమ్మ దేవాలయానికి చెందిన 1 ఎకరం 16 గుంటల భూమి అక్రమ కబ్జాకు గురైందన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి భూమిని పరిశీలించి ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవాలయాల ఆస్తులు భక్తుల విశ్వాసానికి ప్రతీకలు. అలాంటి పవిత్రమైన దేవాదాయ భూములనే కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం. దేవాలయ భూములకు రక్షణ లేకపోతే సామాన్య ప్రజల భూములకు భద్రత ఎక్కడ ఉంటుంది?" అని ప్రశ్నించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో ఈ భూమిని శ్రీ కట్టమైసమ్మ దేవాలయానికి దానం చేసినట్లు ఆధారాలు ఉన్నాయని, అయినప్పటికీ ప్రస్తుతం భూమిపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి పాత రికార్డులు, దాన పత్రాలు, భూ పత్రాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేవాలయ భూములను కబ్జా చేయాలనుకునే భూ మాఫియాకు బీజేపీ గట్టి హెచ్చరిక ఇస్తోంది. ఎవరు ఎంతటి వారైనా సరే, దేవాదాయ భూముల జోలికి వస్తే సహించేది లేదు. భక్తుల ఆస్తులను కాపాడేందుకు ప్రజలతో కలిసి న్యాయపరమైన, ప్రజా



పోరాటాలు చేస్తాం. అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తాం అని తోకల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.
అక్రమ కబ్జాలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, దేవాలయ భూమిని తిరిగి దేవాలయ పరిపాలనకు అప్పగిం చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమం చేపట్టేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. గ్రామ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, దేవాలయ భూములను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

దేవరకొండ జూన్ 22 (వార్త వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 2026/27 విధ్యా సంవత్సరానికి గాను 3 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుటకు పాఠశాలల్లో తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు ఒక ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఒక ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన అభ్య ర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యార్థి కారి రామావత్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గాజీ నగర్, చిన్న ఆడిశర్లపల్లి మరియు పెండ్లిపాకల పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా పోస్ట్ ఖాళీగా ఉన్నాయని ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్, ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి ఉండాలని 18 నుండి 44 సంవత్సరాల మధ్య వయస్సు కల అర్హులైన వారు అర్హత పత్రాలతో దరఖాస్తులను మండల విద్యాధికారి కార్యాలయం కొండమల్లేపల్లి లో జూన్ 23 నుండి జూన్ 26 సాయంత్రం 4 గంటల వరకు సమర్పించాలని అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువు లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో రమావత్ నాగేశ్వరరావు తెలిపారు

## ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

దేవరకొండ జూన్ 22 (వార్తలు వేదిక సూర్య):-

దేవరకొండ మండలంలోని దేవరకొండ గ్రామంలో నేరేడుగోమ్ము సి ఎఫ్ ఎల్ కోఆర్డినేటర్ రాపర్తి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ప్రధానంగా ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పీ ఎం యస్ బీ ) ప్రీమియం సంవత్సరానికి కేవలం 20.ప్రయోజనం ప్రమాదవశాత్తు మరణిస్తే లేదా శాశ్వత వైకల్యం సంభవిస్తే 2 లక్షల బీమా లభిస్తుంది.వయోపరిమితి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల లోపు వారు అర్హులు.2. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై )ప్రీమియం సంవత్సరానికి 436.ప్రయోజనం ఏదైనా కారణం వల్ల (అనారోగ్యం లేదా ప్రమాదం) మరణిస్తే కుటుంబ సభ్యులకు 2 లక్షల బీమాఅందుతుంది.వయోపరిమితి: 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వారు ఈ పథకంలో చేరవచ్చు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ ఉండాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ అసోసియేట్ నాగేష్, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**సిఐటియు కార్యదర్శి ఎండి సలీం**

నల్లగొండ బ్యూరో, జూన్ 22 (వార్తా వేదిక సూర్య )



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీంలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
సోమవారం కనగల్లు మండల కేంద్ర బజార్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జనరల్ బాడీ సమావేశం వేముల నాగయ్య స్మారక భవనంలో జరిగింది ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇండ్లులేని హమాలీ కార్మికులందరికీ ఇల్లు నిర్మిస్తూ హమాలీ కాలనీలు ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన హామీ అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. సంఘటిత, అసంఘటిత రంగాలలో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీలందరికీ పిఎఫ్ ,ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ భవన నిర్మాణ కార్మికుల తరహా లో హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన హమాలీలందరికి నెలకు 9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల లో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించిన చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలో అమలు చేయకుండా ప్రతిఘటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ)జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సిఐటియు మండల కన్వీనర్ నెలగొంద రాసి లింగయ్య ,హమాలీలు ఏటేళ్ల కృష్ణయ్య, పాలకూరి వెంకటేశం, నిరంజన్, శంకరయ్య, రామలింగయ్య, జనార్ధన్ నాగులు పెద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీలో జాప్యంపై నిరుద్యోగులు అశోక్ నగర్‌లో ఆందోళన

**- రాహుల్ గాంధీ వెంటనే స్పందించాలని డిమాండ్**

అశోక్ నగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ):



హైదరాబాద్‌లో నేడు రాష్ట్రంలోని వివిధ పోటీ పరీక్షల అభ్యర్థులు, నిరుద్యోగ యువత ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జరుగుతున్న జాప్యం, పలు శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని మోసపూరిత హామీలతో కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేసిందని ఆందోళన చేశారు. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ చిక్కడపల్లి లైబ్రరీ కి వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ చేస్తామని హామీలు ఇచ్చి, తెలంగాణ నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్యాయం జరుగుతున్న ఒక్కసారి కూడా స్పందించలేదని, రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా యువత గురించి ఉపన్యాసాలు ఇస్తూ, తన పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ యువత రోడ్డెక్కి నిరసనలు చేస్తున్న స్పందించపోవడం బాధాకరం అని నిరుద్యోగులు ఆవేదన చెందారు.
ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టమైన కార్యాచరణ చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, ఈూ, తదితర నియామక ప్రక్రియలను వేగవంతం చేసి, ఖాళీలను పెంచి పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కోరారు.
అలాగే, నియామకాల్లో జాప్యం కారణంగా వేలాది మంది అభ్యర్థులు వయోపరిమితి సమస్యను ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, అవసరమైన చోట వయోపరిమితి సడలింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నియామకాలకు సంబంధించిన అన్ని సందేహాలకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేసి, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగాల భర్తీపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నిరుద్యోగులు హెచ్చరించారు. నిరసన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగగా, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు, పలువురు నిరుద్యోగ జేఏసీ నాయకులను అరెస్టు చేశారు.

# 20 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ, 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సిందే



**నిరుద్యోగులకు బీజేపీ అండగా ఉంటుంది**

నాంపల్లి, హైదరాబాద్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ):

బిజెపి నాయకుడు బీజేఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరుద్యోగ యువత సమస్యల విషయంలో తీవ్ర విమర్శలు చేశారు.
రాష్ట్రంలో 20,000 పోలీస్ ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని స్వయంగా ప్రభుత్వం చెప్తుంటే, కేవలం 5,000 ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఇవ్వడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. 20వేల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.
నిరుద్యోగ యువత జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోందని, వారి ఆవేదనను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ఆ విషయం మర్చిపోయి ప్రవర్తిస్తుంది, వెంటనే చట్టభద్ధమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపిన యువకులపై కేసులు నమోదు చేసి, వారిని అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు.
స్థానికత (రాశీఝశ్రీ) నిబంధనలలో ఉన్న అస్పష్టత మరియు పోలీసు సర్వీసుల విషయంలో తెలంగాణలో పెట్టిన కఠినమైన హైట్, లాంగ్ జంప్ నిబంధనలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు
ప్రభుత్వ తరపున మంత్రులు భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్యపై వేర్వేరు గణాంకాలు చెబుతున్నారని, దీనిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు
ఒకవేళ ప్రభుత్వం తక్షణమే 20,000 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయకపోతే, చట్ట బద్ధమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోతే భారతీయ జనతా పార్టీ నిరుద్యోగుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

# అనుమతులు ఉన్న కేటీఆర్ ఫ్లెక్సీల తొలగింపు దుర్మార్గం..

**జీహెచ్ఎంసీ వైఖరిపై బీఆర్ఎస్ ముట్టడి!**

**- కేటీఆర్ సభ విజయవంతం కావడంతో అధికార పార్టీలో మొదలైన వణుకు!**

**- మూడు నెలలుగా డ్రైనేజీ సమస్య పట్టని అధికారులకు, ఫ్లెక్సీలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదా?**

**- అధికారుల కక్షసాధింపు చర్యలపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం!**

రాజేంద్రనగర్, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఆదివారం జరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో, కార్యకర్తల సమావేశం ముగిసి 24 గంటలు కాకముందే.. ముందస్తు అనుమతి ఉన్న ఫ్లెక్సీలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అధికారుల కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ శంషాబాద్ 119వ డివిజన్ అధ్యక్షుడు కొనమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి శంషాబాద్ జీహెచ్ఎంసీ గ్రేటర్ కార్యాలయాన్ని ముట్టడించారు. కేటీఆర్ కార్యక్రమం కోసం మూడు రోజుల ముందే జీహెచ్ఎంసీ అధికారుల నుంచి ముందస్తు అనుమతులు (పర్మిషన్లు) తీసుకున్నామని, రూ. 10 లక్షలు వెచ్చించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. అన్ని నిబంధనలు పాటించినా, కేటీఆర్ ప్రోగ్రామ్ ముగియగానే ఏకపక్షంగా వాటిని తొలగించడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని మండిపడ్డారు. కార్యాలయం ముందు బైఠాయించి అధికారుల తీరుకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ వాగ్వాదానికి దిగారు. ఆందోళన ఉధృతం కావడంతో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుమన్‌రావు అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫోన్ ద్వారా డిప్యూటీ కమిషనర్‌తో నేరుగా మాట్లాడారు. "అన్ని అనుమతులు ఉండి, టాక్స్ కట్టిన ఫ్లెక్సీలను 24 గంటలు తిరగకముందే ఎలా తొలగిస్తారు?" అని అధికారుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఫోన్ చేయడంతో వెనక్కి తగ్గిన డిప్యూటీ కమిషనర్.. ఫ్లెక్సీల తొలగింపును తక్షణమే నిలిపివేయాలని తన సిబ్బందిని ఆదేశించారు. సమాచారం అందుకున్న ఆర్జీఐఏ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ అశోక్ వర్మ తన బృందంతో జీహెచ్ఎంసీ కార్యాలయానికి చేరుకున్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా బీఆర్ఎస్ నేతలకు నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించివేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. నిన్నటి కేటీఆర్ సభ విజయవంతం కావడంతో అధికార పార్టీలో వణుకు మొదలైందని, అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత మూడు నెలలుగా శంషాబాద్ రాళ్లగూడ రోడ్డుపై డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ కంపు కొడుతోంది. ప్రజలు నరకం చూస్తున్నారు. దానిపై కన్నెత్తి చూడని అధికారులకు.. ఫ్లెక్సీలు పీకేయడానికి మాత్రం అంత ఉత్సాహం ఎక్కడి నుంచి వచ్చింది? అని నిలదీశారు. ప్రజల వద్ద ముక్కుపిండి పన్నులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధను, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చూపించాలని డిమాండ్ చేశారు.
శంషాబాద్‌లో ఆదివారం జరిగిన కేటీఆర్ రోడ్ షోలో జేబుదొంగలు, చైన్ స్నాచర్లు హల్‌చల్ చేశారు. జనాల రద్దీని ఆసరాగా చేసుకుని చేతివాటం ప్రదర్శించారు. రోడ్ షోలో పాల్గొన్న ఒక ముఖ్య నేత మెడలోని రెండు తులాల బంగారు గొలుసును దుండగులు తెంచుకుపోయారు. అంతేకాకుండా, మరికొందరు కార్యకర్తల జేబుల నుంచి నగదును అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఆర్జీఐఏ పోలీసులు.సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



## చింతపల్లి మండల కేంద్రంలో స్టేషనరీగా మారిన ప్రైవేటు పాఠశాలలు

**తక్షణమే ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని చింతపల్లి మండలం విద్యాధికారి నీరుడు అంజయ్య గారికి వినతి పత్రం**

**బిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకండి మురళి**

దేవరకొండ జూన్ 22 (వార్త వేదిక సూర్య):-

తెలంగాణలో విద్యా వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుంది అని బిఆర్ఎస్వీ చింతపల్లి మండలం అధ్యక్షులు ఆరెకంటి మురళి అన్నారు. సోమవారం రోజున చింతపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ
స్టూడెంట్ లకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన స్కూళ్లు ప్రస్తుతం స్టేషనరీగా టైలరింగ్ షాపులుగా మారిపోయాయి పలు ప్రైవేట్ పాఠశాలలు స్టూడెంట్ కి కావాల్సిన యూనిఫామ్ తో సహా నోట్ బుక్స్ టై బెల్టు తోపాటు తమ వద్ద కానీ లేదా తాము చెప్పినా చోటనే కొనాలని హుకుం జారీ చేశారు తప్పని పరిస్థితులలో కొనేందుకు వెళ్తున్న తల్లిదండ్రులకు అక్కడి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి బయట మార్కెట్ లో దొరికే ధర కంటే మూడు నాలుగు రెట్లు ఎక్కువగా వసూలు చేస్తూ విద్యార్థుల పేరెంట్స్ ను నిలువు దోపిడి చేస్తున్నారు ప్రతి సంవత్సరం అకాడమిక్ ఇయర్ ప్రారంభంలో ఈ వ్యవహారం జరుగుతున్న స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు ప్రైవేట్ స్కూళ్లలో ఆయా బడులల్లో ప్రీ ప్రైమరీ నుంచి టెన్త్ వరకు సెక్షన్లను కొనసాగుతున్నాయి స్కూల్ ఆవరణంలో ఎలాంటి అమ్మకాలు జరుపకూడదు కానీ పలు ప్రవేట్ పాఠశాలలో వాటి ఆవరణంలోనే బుక్ చేసినది షాపులను ప్రారంభించారు టెస్ట్ బుక్ నోట్ బుక్ వర్క్ షీట్ అంటూ వాటికి అధిక ధరలకు తల్లిదండ్రులకు అంటగడుతున్నారు 1వ తరగతి చదివే చిన్నారికి 20 నుంచి 40 పుస్తకాలను కనిపిస్తున్నారు అదే స్థాయిలో నోట్ బుక్స్ కూడా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు వీటి అవసరం లేకుండా సిలబస్ ప్రాక్టీస్ పేరుతో పేరెంట్స్ కి అమ్ముతున్నారు ఎల్కేజీ యూకేజీ పిల్లలకు కూడా కిలోల కొద్ది పుస్తకాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు బయట మార్కెట్లో 1500 నుంచి 2000 వేల లోపు వచ్చే పుస్తకాలు బుక్స్ కిట్ కు స్కూల్లో 15,000 నుంచి 20 వేల వరకు చార్జ్ వేస్తున్నారు
.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఆయన తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో అనేక కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని ఆయన అన్నారు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు గురుకుల విద్యాసంస్థలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, మౌలిక సదుపాయాల కొరత, సిబ్బంది సమస్యలు, విద్యార్థుల భద్రత వంటి అంశాలను పట్టించుకోకుండా గురుకుల వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ ప్రచారాన్ని పక్కనపెట్టి విద్యార్థుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు

## మాదిగల ఉద్యోగాలను రోస్టర్‌కు విరుద్ధంగా ఇతరులకు కేటాయించారు : ఎం.జి.యు ఎంఎస్ఎఫ్...

నల్లగొండ బ్యూరో, జూన్ 22 (వార్తా వేదిక సూర్య )

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవల చేపట్టిన ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో మాదిగ (ఎస్.సి.మాదిగ) సామాజిక వర్గానికి రోస్టర్ ప్రకారం రావాల్సిన ఉద్యోగాలను రోస్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఇతర వర్గాలకు కేటాయించారని ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు మాచర్ల సుధీర్ మాదిగ ఆరోపించారు. ఈ మేరకు ఆధారాలతో కూడిన వినతిపత్రాన్ని యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు అందజేశారు. మాదిగలకు కేటాయించాల్సిన గ్రూప్-2 కేటగిరి పోస్టులను కూడా రోస్టర్‌ను పక్కనబెట్టి అగ్రవర్ణాలకు కేటాయించడం సామాజిక న్యాయానికి విరుద్ధమని పేర్కొన్నారు.గత మూడు దశాబ్దాలుగా మాదిగల వాటా కోసం ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ, విశ్వవిద్యాలయం నియామకాల్లో ఆ హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. నియామకాలపై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేసి, రోస్టర్ ఉల్లంఘనలకు బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు మాదిగలకు రావాల్సిన ఉద్యోగాలను అదే సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. మాదిగల రిజర్వేషన్ల కోసం దశాబ్దాల కాలం పాటు విశ్వవిద్యాలయంలో అనేకమైనటువంటి ఆందోళన కార్యక్రమాలు చేసి సాధించుకున్న రిజర్వేషన్లు విశ్వవిద్యాలయం నియామకాల్లో పాటించలేదని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ నాయకులు శరత్, ఎస్.ఎఫ్.యు నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం జూన్ 23, 2026
సంపుటి : 2 సంచిక : 34
Follow:



## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ జూన్ 22 వార్త వేదిక సూర్య

నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, స్వయంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 43 మంది బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.

ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, భూ వివాదాలుకుటుంబ కలహాలుమోసాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి తగిన సూచనలు చేశారు

ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అందిన వినతులపై సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

## సమాచార హక్కు చట్టం సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి

నల్లగొండ బ్యూరో, జూన్ 22 (వార్తా వేదిక సూర్య )



జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, సుపరిపాలనకు మూలస్తంభమైన సమాచార హక్కు చట్టం--2005ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ (ఎస్.హెచ్ సి..ఎస్.సి) జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజు ఆదేశాలు, మార్గదర్శకత్వం మేరకు, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నల్లగొండ జిల్లా కమిటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలలో సమాచార హక్కు చట్టం--2005 లోని సెక్షన్ 4 (1) (బి) నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయడం, స్వచ్ఛంద సమాచార వెల్లడింపును ప్రోత్సహించడం, సమాచార అభ్యర్థనలకు నిర్ణీత గడువులో సమాధానాలు అందించడం, ప్రజలకు సమాచార హక్కు చట్టంపై విస్తృత అవగాహన కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేయడం వంటి కీలక అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సమాచార హక్కు చట్టం ప్రజలకు కేవలం సమాచారం పొందే హక్కును మాత్రమే కాకుండా, అవినీతిని నిరోధించే శక్తివంతమైన ఆయుధంగా, సుపరిపాలన సాధనకు మార్గదర్శకంగా నిలుస్తుందని కమిటీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు సిద్ధం వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు బైరు రవి, మరియు జిల్లా కార్యదర్శి పగడాల లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని నియంత్రించండి

### పిడిఎస్యు-పివైఎల్- పేరెన్స్ కమిటీల డిమాండ్

నల్లగొండ బ్యూరో, జూన్ 22 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ డొనేషన్స్ పేరుతో విచ్చల విడిగా విద్యార్థుల వద్ద ముక్కు పిండి ఫీజులు వసూళ్లు చేస్తున్నారని, అంతే కాకుండా టీసీ, అడ్మిషన్ ల పేరుతో వేలకు వేలు నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు చేయడమే కాక బుక్స్ అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నారని, విద్యాధికారులు, పాలక యంత్రాంగం చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తుందని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు పోలె పవన్, పీ వై యల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి వి చారి, పేరెన్స్ అసోసియేషన్ నాయకుడు బొమ్మిడి నగేష్ లు ఆరోపించారు.

గీవెన్స్ లో భాగంగా సోమవారం పిడిఎస్ యూ, పీ వై యల్, పేరెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా కేంద్రం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డాగా మారిందని అన్నారు. వేలకు వేలు డొనేషన్ ఫీజులు వసూళ్లు చేస్తూనే మరోవైపు టీసీ ఇవ్వడానికి పదిఏను వందల నుండి మూడు వేలు, అడ్మిన్ ఫీజు మూడు వేల రూపాయలతో పాటు పుస్తకాలకు నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఐదు వేల నుండి పది ఏను వేల వరకు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసరం దండుకుంటున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. చర్యలు తీసుకోకుండా జిల్లాలో అధికార యంత్రాంగం మొద్దు నిద్రలో ఉన్నదని ఏద్దేవా చేశారు. కామన్ ఫీజులతో పాటు డ్రెస్, షూష్, టై, బెల్ట్ తదితర వస్తువులు విద్యాసంస్థలలో విక్రయించరదనీ తెలిపారు. కొన్ని పాఠశాలలు ప్రైవేట్ బుక్ స్టాల్స్ కు కమిషన్ పద్దతిలో పుస్తకాలు అమ్మడానికి ఒప్పందం కుదుర్చుకొని విద్యార్థులను ముక్కు పిండి ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. వెంటనే పాఠ్య పుస్తకాలను అధిక ధరలకు అమ్మే పాఠశాలలను, బుక్ స్టాల్స్ ను గురించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కార్మికుల ను పర్మినెంట్ చేయాలి



### 2 వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం



నల్లగొండ బ్యూరో, జూన్ 22 (వార్తా వేదిక సూర్య )

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని వివిధ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులందరికి డిఏ అమలు చేయాలని, మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు రూ.30,000/లు ఇవ్వాలని, ఐఎఫ్ఎంఐఎస్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరించాని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా పర్మినెంట్, కనీస వేతనాలు అమలు కావడం లేదు. అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదు. అనేక మున్సిపాల్టీలలో నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదు. కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. అటువంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదు. దీంతో నిత్యం మురికి మలినాలలో పనిచేస్తున్న కార్మికులు అస్వస్థతకు గురైనా, రోగాల బారిన పడిన, ప్రమాదాలకు గురైన ఏలాంటి వైద్య సేవలు అందని పరిస్థితి ఎదురౌతుంది. అనేక మున్సిపాల్టీలలో ఉన్న ఈ సమస్యను పరిష్కరించి ప్రభుత్వ ఆసుపత్రులలో ఇఎస్ఐ వైద్య సేవలకు విభాగాన్ని కేటాయించి వైద్యాన్ని కార్మికులకు అందించాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు చెల్లిస్తామని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామినిచ్చింది. 2సంవత్సరాలు కావస్తున్నా అమలుకు నోచుకోలేదు. 2వ పిఆర్సి లోనైన కనీస వేతనం రూ.26,000/లుగా నిర్ణయించి కేటగిరీల వారిగా అమలు చేయాలి. వివిధ ప్రభుత్వం శాఖలలోని వారికి అమలు చేస్తున్న విధంగా మున్సిపల్ కార్మికులందరికి డిఏ అమలు చేయాలి.మున్సిపల్ సిబ్బందికి 2005-2006 సంవత్సరాల నుండి పి.ఎఫ్. ఇఎస్ఐ అమలౌతున్నది. కార్మికుల వాటా, ప్రభుత్వ వాటాను కలిపి కార్మికుల ఖాతాలలో జమ చేస్తున్నారు. అనేక మున్సిపాల్టీలలో కార్మికుల వేతనాల నుండి డబ్బులు కట్ చేస్తున్నప్పటికీ పి.ఎఫ్, ఇఎస్ఐఐ ఖాతాలలో జమ చేయడం లేదు. దీంతో కోట్ల రూపాయలకు బకాయిలు పెరిగిపోయాయి. తక్షణమే పి.ఎఫ్, ఇఎస్ఐ బకాయిల సమస్యను పరిష్కరించాలి. కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో గతంలో అవకాశం కల్పించిన విధంగా మున్సిపల్ కార్మికుల స్థానంలో రీప్లేస్మెంట్ చేయాలి మున్సిపాల్టీలలో విలీనమైన పంచాయతీల కార్మికులకు గెజిట్ అయిన నాటినుండే మున్సిపాల్టీలలో అమలు చేస్తున్న వేతనాలు ఇవ్వాలి. దహన సంస్కరాల ఖర్చులకు రూ.30,000/లు చెల్లించాలి. ఐఎఫ్ఎంఐఎస్ ఆన్లైన్ పోర్టల్లో నమోదు కాని మున్సిపల్ కార్మికుల పేర్లను తక్షణమే నమోదు చేయాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, పని చేసిన కాలానికి వేతనాలు చెల్లించాలి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పైన తెలియపర్చిన అంశాలను దృష్టిలో పెట్టుకొని నూతన పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లు నిర్ణయించాలని, మున్సిపల్ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, కొత్త కార్మికులకు జీఓ ప్రకారం వేతనాల అమలు, తమరి పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇతర అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి మా సమస్యలను పరిష్కరించగలరని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, యూనియన్, జిల్లా ఉపాధ్యక్షులు పాల లక్ష్మయ్య, కత్తుల సైదులు, అన్నిపాక శ్రీను, జనుపాల జ్యోతి, చిలుముల వెంకన్న, చిక్కుల రాములు, పందుల లింగయ్య, పేర్ల సంజీవ, బీపంగి నాగరాజు, కత్తుల కృష్ణవేణి, ఎస్కే జానీ, యాదమ్మ, ముత్తమ్మ, ఏర్పుల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ కు బలమైన పునాది

### పాఠశాలకు విరాళంగా బస్సు అందజేసిన ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ బాస్కర్







గట్టుప్పల జూన్22.వార్త వేధిక సూర్య:"

విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ కు బలమైన పునాది అని ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ బాస్కర్ పేర్కొన్నారు. గట్టుప్పల మండల కేంద్రం లో పీఎంశ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాల కు విద్యార్థుల సౌకర్యార్థం ఈఎల్వి బాస్కర్ ఫౌండేషన్ చెర్మెన్ 30 లక్షల విలువచేసే నూతన బస్సును పాఠశాల కు విరాళంగా అందజేశారు,ఈఎల్వి చెర్మెన్ బాస్కర్ కు ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారూ మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్యంతో ముందుకు వెళ్లాలని తన ఫౌండేషన్ ద్వారా పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.విద్యార్థులు ర్యాంకులు సాధిస్తేనే నాకు తృప్తి కలుగుతుందాన్నారు.భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఎంఈఓ అమృత దేవి మాట్లాడుతూ అడగగానే పాటశాల కు బస్సు సౌకర్యం కల్పించిన ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ బాస్కర్ కు అభినందనలు తెలుపుతూ అందరి సహకారం తో ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రజా ప్రతినిధుల పెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధి కి కృషి చేస్తామని విద్యార్థుల భవిష్యత్ లక్ష్యంగా విద్యానందిస్తూ ముందుకు వెళ్తామని తెలిపారు. మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ ఇరుగుదిండ్ల బాస్కర్ తన సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించడాన్ని అభినందించారు, పెండింగ్ ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని ప్రభుత్వం పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, సర్పంచ్ లు సింగం వెంకటేష్, పంకెర్ల ప్రభాకర్,మాజీ ఎంపిటీసీ గోరిగే సత్తయ్య, బండారు చంద్రయ్య, ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్,పున్న కిషోర్, భవాండ్ల శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం,పున్న ఆనంద్, నారని జగన్ వివిధ గ్రామాల ప్రధానోపద్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి




### ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించాలి

### ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్

నల్లగొండ బ్యూరో, జూన్ 22 (వార్తా వేదిక సూర్య )

కలెక్టరేట్. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో స్వాగతం పలుకుతుందని అన్నారు. ప్రభుత్వం జూన్ 12 నాటికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర సౌకర్యాలను అందజేస్తామని ప్రకటించింది. అయితే పాఠశాలలు ప్రారంభమై చాలా రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు పూర్తిస్థాయిలో అందలేదు. పాఠ్యపుస్తకాలలో కూడా కొన్ని టైటిల్స్ అందుబాటులో లేవు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయి. పుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్టులు, టైలు, షూలు, సాక్సులు తదితర వస్తువులను విద్యార్థులపై బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నారు. పాఠశాలలకు ఆకర్షణీయమైన పేర్లు జోడించి ప్రచారం చేస్తూ నర్సరీ స్థాయి నుంచే లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతున్నాము. రాష్ట్రంలోని సుమారు 27,000 ప్రభుత్వ పాఠశాలలను 4,000 పాఠశాలలుగా కుదించే ప్రతిపాదన ప్రభుత్వ విద్యా వ్యవస్థకు నష్టం కలిగించే ప్రమాదం ఉంది. కాబట్టి పాఠశాలల సంఖ్యను తగ్గించకుండా జనాభా ప్రాతిపదికన కొత్త ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి, ఇప్పటికే ఉన్న పాఠశాలలను బలోపేతం చేయాలని కోరుతున్నాము.లేని పక్షం లో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బలమైన సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, బుడిగ,వేంకటేష్,కోరే రమేష్,ముస్కు రవిందర్, మారుపాక కిరణ్, నల్లబెల్లి జగదీష్, లోహి,ఎం.ఏ .సైఫ్,ప్రణిత్, అడిల్ ,నవదీప్,సంపత్, వర్షిత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ట్యాటో వేయించుకున్న సూర్యాపేట అభిమాని

### గుండె పై చిత్రం గీయించుకున్న మొండికత్తి వెంకన్నను కృతజ్ఞత తెలిపిన ఎమ్మెల్యే

నల్లగొండ బ్యూరో, జూన్ 22 (వార్తా వేదిక సూర్య )

సూర్యాపేట పట్టణానికి చెందిన మొండికత్తి వెంకన్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పై తనకున్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు. తన గుండెపై ఎమ్మెల్యే వేముల వీరేశం ట్యాటో చిత్రాన్ని గీయించుకొని ప్రత్యేక అభిమానాన్ని ప్రదర్శించారు.

**ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన అభిమాని**

సోమవారం ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంని మర్యాదపూర్వకంగా కలిసి ఈ టాటూ చూయించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంకన్న ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, ప్రజల ప్రేమాభిమానాలు తనకు మరింత బాధ్యతను గుర్తుచేస్తాయని అన్నారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. అభిమానుల ఆదరణే తనకు బలం అని తెలిపారు.

## ప్రజా సేవలో లయన్స్ క్లబ్ పోషిస్తున్న పాత్ర అభినందనీయం

నల్లగొండ బ్యూరో, జూన్ 22 (వార్తా వేదిక సూర్య )



నకిరేకల్ పట్టణం లోని నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నకిరేకల్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సూర్యచంద్రర్ రావు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సూర్యచంద్రర్ రావు కి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో లయన్స్ క్లబ్ పోషిస్తున్న పాత్ర అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. వైద్య, విద్య, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో క్లబ్ మరింత ముందుకు రావాలని సూచించారు. సమాజ సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

## భూ అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### తహశీల్దార్, సర్వేయర్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం డిమాండ్

గట్టుప్పల జూన్ 22.వార్త వేదిక సూర్య

గట్టుప్పల మండలంలో భూ సర్వేలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, రిజిస్ట్రేషన్లలో భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ తహశీల్దార్ రాములు, ప్రైవేట్ సర్వేయర్ అశోక్ పై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. చఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, గట్టుప్పల్ గ్రామానికి అనుకుని ఉన్న ప్రభుత్వ భూములు, వ్యవసాయ భూములకు సంబంధించిన సర్వే ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపించారు. సర్వే నంబర్--2లోని భూమికి సంబంధించి ప్రైవేట్ సర్వేయర్ బొడ్డుపల్లి అశోక్ తప్పుడు సర్వే నివేదిక రూపొందించి, అందులో 30 గుంటల మిగులు భూమి ఉన్నట్లు చూపించారని పేర్కొన్నారు. ఆ నివేదిక ఆధారంగా తహశీల్దార్ కొందరు ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.గతంలో ప్రభుత్వ భూమిగా నమోదైన సర్వే నంబర్--7 భూమిని తప్పుడు రికార్డులు, సర్వే నివేదికల ఆధారంగా సర్వే నంబర్--2లో భాగంగా చూపించి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. చఅలాగే సర్వే నంబర్లు 158, 159లో ఉన్న వ్యవసాయ భూములను గుంటలు గుంటలుగా విభజించి ఇండ్ల ప్లాట్లుగా విక్రయించేందుకు అనుకూలంగా రిజిస్ట్రేషన్లు నిర్వహించి, నాళా (చీూాూా) ప్రొసీడింగ్స్ జారీ చేశారని ఆయన విమర్శించారు.

మండలంలో జరుగుతున్న భూ అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కలెక్టర్‌ను కర్నాటి వెంకటేశం కోరారు.

# గ్రామంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేసిన
- మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

**మహేశ్వరం, జూన్ 22, వార్త వేదిక సూర్య** గ్రామంలో నిరుపేదలు ఉన్న ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో కలిసి మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ వినతి పత్రం అందజేశారు. సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,ఉప సర్పంచ్ జొరాల రమేష్, స్థానిక సమస్యలపై గ్రామంలో నిరుపేదలు ఉన్నటువంటి ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు నకు, మహేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సి బాలికల వసతి గృహమును 100 పడకల నుండి 200 పడకల వరకు పెంచాలని, టి జి మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కోసం ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు, అదేవిధముగా గ్రామంలోని మెట్ల బావి, గడికోట ప్రాంగణమును సి ఎస్ ఆర్ నిధులతోటి అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రమంగా మార్చుటకు స్థానిక శాసన సభ్యురాలు మాజీ విధ్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో జిల్లా కల్లెక్టర్ రంగారెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

సమస్యలపై కల్లెక్టర్ రంగారెడ్డి జిల్లా సానుకూలంగా స్పందిస్తూ అంశాలకు సంబంధించి నిధుల మంజూరుకు ఆమోదం తెలిపారు. అనతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ మహేశ్వరం పరిధిలో నిరుపేదలైన, అర్హులైన స్థానిక ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అదేవిధమంగా గ్రామంలోని అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేసే విదంగా ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి గ్రామానికి మరింత అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.






## టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడి కుమార్తె బారసాల వేడుకకు హాజరైన గొంగిడి సునితా మహేందర్ రెడ్డి దంపతులు



**మోటకొండూరు,జూన్ 22,(వార్త వేదిక సూర్య:–** మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన టీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు బొట్ల ప్రశాంత్ కుమార్తె బారసాల (నామకరణ) వేడుక వైభవంగా జరిగింది. ఈ శుభకార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు మాజీ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గొంగిడి సునితా మహేందర్ రెడ్డి దంపతులు నూతన జన్మనెత్తిన శిశువును దర్శించుకుని, ప్రత్యేకంగా ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు. అనంతరం బొట్ల ప్రశాంత్ కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ వేడుకలో గొంగిడి దంపతులతో పాటు మోటకొండూరు మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, టీఆర్ఎస్వీ కార్యకర్తలు మరియు బొట్ల ప్రశాంత్ కుటుంబ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు.

## స్వదేశానికి బొక్క కృష్ణవేణి పురుషోత్తం రెడ్డి



**రామన్నపేట, జూన్ 22(వార్తా వేదిక సూర్య) :** అమెరికాలోని టెక్సాస్ నగర పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి వస్తున్న మండలంలోని బాచుప్పల మాజీ సర్పంచ్బొక్క కృష్ణవేణి పురుషోత్తం రెడ్డికి పలువురు బంధువులుకాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆ గ్రామ ప్రజలు స్వాగతశుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలం పాటు గ్రామ అభివృద్ధికి పాటుపడే విధంగా ప్రజలు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- గుండాల ఎస్సై శోభన బాబు**

**ఆలేరు నియోజవర్గం /వార్తా వేదిక సూర్య:–** గుండాల మండలంలోని వెల్మజల గ్రామంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండాల సబ్ ఇన్స్పెక్టర్ ఎం. శోభన బాబు ముఖ్యంగా పాల్గొని విద్యార్థులు, యువత మరియు గ్రామ ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై శోభన బాబు మాట్లాడుతూ, మత్తు పదార్థాల బారిన పడిన వ్యక్తుల జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని అన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు బానిసైతే భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ వల్ల ఆరోగ్యం, కుటుంబం, సమాజం తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు.డ్రగ్స్ వద్దు -- స్పోర్ట్స్ ముద్దు" అనే నినాదంతో యువతను క్రీడల వైపు మళ్లించాలని ఆయన సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే మంచి భవిష్యత్తు సాధించవచ్చని చెప్పారు. యువత తమ లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణతో కూడిన జీవనం గడపాలని, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌసుద్దిన్ అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవితా శ్రీనివాస్, మండల విద్యాధికారి శ్రీ అగ్గి రాములు, గ్రామ ఉపసర్పంచ్ మహేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి బొడ్డుపల్లి రేణుక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే వార్డు సభ్యులు, హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ సింగారం రమేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన పొందారు. సమాజాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఎస్సై శోభన బాబు పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం గ్రామ ప్రజల్లో మంచి చైతన్యాన్ని కలిగించింది.






## దేవాదాయ శాఖ డైరెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి సామాజిక కార్యకర్తలు



**యాదాద్రి భువనగిరి /వార్తావేదిక సూర్య:–** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ఇటీవల తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ డైరెక్టర్ గా పదోన్నతి పై వెళ్ళిన ఎం. హనుమంతరావు ను సోమవారం హైదరాబాద్ లోని కార్యాలయంలో భువనగిరి కి చెందిన సామాజిక కార్యకర్తలు బర్రె సుదర్శన్, నల్ల కృష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా, వె-ుమెంటో లతో ఎండోమెంట్ డైరెక్టర్ ఎం. హనుమంతరావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో పనిచేస్తున్న , ముఖ్యంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో పనిచేస్తున్న ఎస్సీ/ ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, పదోన్నతి విషయంలో పారదర్శకత పాటించాలని బర్రె సుదర్శన్ డైరెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హనుమంతరావు ఆత్మీయంగా ఆహ్వానించారని, దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ముఖ్యంగా ఎస్సీ/ ఎస్టీ ల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు బర్రె సుదర్శన్ మీడియాతో తెలిపారు.

## ఖమ్మంపాటి శ్యామ్‌కు అవార్డు ప్రధానం



**మోత్కూరు, జూన్ 22 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్న ఖమ్మంపాటి శ్యామ్ పీ హెచ్ డీ లో స్టడీ అండ్ స్టెబిలిటీ ఇండికేటింగ్ ,ఆర్.పిబిబి హెచ్పిసిఎల్సి మెథడ్ ఫర్ బల్క్ అండ్ ఫార్మా న్యూటికల్ ఫార్మా లేషన్ లో పరిశోధన చేసినందుకు తనకు నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రూప ఆధ్వర్యంలో అసోసియేట్ ప్రొఫెసర్ నూర్జహాన్ పాలమూరు యూనివర్సిటీ గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు శ్యామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పరిశోధనను యూనివర్సిటీ రిజిస్ట్రార్ అధికారులు చూసి అభినందించారని,తనకు అవార్డు రావడం శ్యామ్ సంతోషం వ్యక్తం చేశారు.

# బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా రెండోసారి 'బుల్లెట్ మాధురి చంద్ర' నియామకం

**- హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు**

**యాదాద్రి భువనగిరి/ వార్తా వేదిక సూర్య:–** యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన శ్రీమతి బుల్లెట్ మాధురి చంద్ర రెండోసారి నియమితులయ్యారు. ఆమె నియామకం పట్ల జిల్లాలోని బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

### తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర

మలిదశ తెలంగాణ ఉద్యమంలో బుల్లెట్ మాధురి చంద్ర గారు అత్యంత చురుకైన పాత్ర పోషించారు. విద్యార్థులను ఉద్యమం వైపు చైతన్యపరిచి, ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపారు. తెలంగాణ ఉద్యమ జేఏసీ లో కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉద్యమ విజయానికి విశేష కృషి చేశారు. రాజకీయ జీవితంలో మహిళా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేసిన ఆమె.. గతంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. అనంతరం 2024లో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి విజయవంతంగా నిర్వహించారు.

### సేవలను గుర్తించి మరోసారి అప్పగించిన బాధ్యతలు

పార్టీ పట్ల మాధురి చంద్రకు ఉన్న నిబద్ధత, మహిళా సాధికారత కోసం చేసిన కృషి, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం మరియు పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తించిన బీజేపీ అధిష్ఠానం.. ఆమెకు మరోసారి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకుల ప్రశంసలు పొందిన ఆమె.. భవిష్యత్తులో కూడా పార్టీ అభివృద్ధికి, మహిళల సంక్షేమానికి మరింత కృషి చేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



### బిజెపి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు

తనపై నమ్మకంతో రెండోసారి జిల్లా అధ్యక్షురాలిగా అవకాశం కల్పించిన కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా ముఖ్య నాయకులకు మరియు తనకు సహకరించిన ప్రతి ఒక్క బీజేపీ కుటుంబ సభ్యునికి ఈ సందర్భంగా బుల్లెట్ మాధురి చంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతులకు సబ్సిడీపై విత్తనాలు ఎరువులు అందించాలి




**మోత్కూరు, జూన్ 22 ( వార్త వేదిక సూర్య):** ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సబ్సిడీపై అందించాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులో ఆయన విలేకరులతో. మాట్లాడుతూ. రాష్ట్రంలో రైతాంగం అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రబీ దాన్యం కొనుగోలు ప్రక్రియ ఇప్పటికీ ఇంకా పూర్తి కాలేదని విమర్శించారు.. దాన్యం కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక మానసిక శారీరక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వ్యవసాయానికి కీలకమైన ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికి రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువుల సరఫరాలో స్పష్టత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత అనుభవాల దృష్ట్యా కల్తీ విత్తనాలు నాసిరకం ఎరువుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి కల్తీ సరుకుల విక్రయాలను అరికట్టాలని కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులను సబ్సిడీపై అందుబాటులో ఉంచాలని,కల్తీ విత్తనాలు విక్రయించేవారిపై పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సాగుకు ఏలాంటి ఆటంకాలు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు కురిమేటి యాదయ్య, పానుగళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి



**మోత్కూరు, జూన్ 22 ( వార్త వేదిక సూర్య):** జిల్లాస్థాయిలో ధరల నియంత్రణకు కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ వెంకారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాల్లో వ్యాపారస్తులు అక్రమార్జనకు అలవాటు పడి వినియోగదారులను మోసగిస్తున్నారని పేర్కొన్నారు. గ్యాస్ రేట్ పెరిగిన సందర్భలలో తినుబండారాలు హోటల్స్ స్వీట్స్ షాపులు బేకరీలు బిర్యాని సెంటర్లు అడ్డగోలుగా రేట్లు పెంచి వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. డిజిల్ పెట్రోలు లీటర్ కు 10 రూపాయలు పెరగడంతో వ్యాపారస్తులు అధిక ధరలతో నిత్యవసర వస్తువులు. కూరగాయలు కిరాణా సరుకులు ఆటో చార్జీలు వ్యవసాయ సంబంధిత యంత్రాలు కిరాయి ధరలు అధిక మొత్తంలో రేట్లు పెంచి వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరల ను కట్టడి చేయుటకు జిల్లా స్థాయిలో ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేసి వినియోగదారులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట భువనగిరి సినీ కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ కడారి వెంకటేశ్వర్లు ఉన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

మంగళవారం
జూన్ 23, 2026
సంపుటి : 2, సంచిక : 34
Follow:




# ఏఐసీసీ ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లకు ఘన స్వాగతం

- సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**భువనగిరి /వార్త వేదిక సూర్య :-** వరంగల్ పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని న్యూ వివేరా హోటల్‌లో ఆగిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకి.. డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలలో ఘనంగా స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.రాష్ట్ర పార్టీ అగ్రనేతలు జిల్లాకు రావడంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హోటల్ పరిసరాల్లో కాంగ్రెస్ శ్రేణుల సందడి నెలకొంది. నేతలను మర్యాదపూర్వకంగా కలిసిన బీర్ల ఐలయ్య.. జిల్లాలోని పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలపై కాసేపు ముచ్చటించారు.ఈ ఘన స్వాగత కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్, పీసీసీ నాయకులు దర్గాయి హరిప్రసాద్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాల్ రాజ్, మగ్దుంపల్లి సర్పంచ్ శిగ నరేష్ గౌడ్, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోట్ల మల్లేశ్, ముఖ్య నాయకులు గుమిడెల్లి రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయుడు



**మోత్కూరు, జూన్ 22 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎర్ర శంకర్ సోమవారం నాడు తన కుమార్తె ఎర్ర వర్షిణిని తను పనిచేసే ప్రభుత్వ పాఠశాలలోనే 6వ, తరగతిలో చేర్పించి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అరవింద రాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువులు చెప్పే ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ



పాఠశాలలో చేర్పించడం అభినందనీయమని అన్నారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వల్ల ప్రజలకు కూడా ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం కలుగుతుందని ఈ విషయంపై ప ప్రతి ఒక్కరూ దృష్టి సారించి, ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసంతమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య, శంకర్, రాంప్రసాద్, వెంకటయ్య, ప్రవీణ్ ,రామకృష్ణ, వెంకటేశ్వర్లు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# వర్షాకాలానికి ముందే కరీంగూడ పైప్‌లైన్‌కు రక్షణ కల్పించాలి

- కలెక్టర్‌కు వివరించిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

**యాదాద్రి భువనగిరి/ వార్త వేదిక సూర్య:-** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భువనగిరి పట్టణానికి హైదరాబాద్ నుంచి హెచ్ఎండ బ్ల్యూఎస్ఎస్ ద్వారా సరఫరా అవుతున్న 5.70 ఎంఎల్‌డీ కృష్ణా మంచినీటి పైప్‌లైన్‌కు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)కు వినతిపత్రం అందజేశారు.కరీంగూడ వాగు వద్ద అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా పైప్‌లైన్ పూర్తిగా బయట పడిపోయి తేలాడుతున్న పరిస్థితి నెలకొ ందని ఆయన తెలిపారు. భారీ వర్షాల సమ యంలో వాగు ఉద్ధృతి పెరిగితే పైప్‌లైన్ దెబ్బ తిని కొట్టుకుపోయే ప్రమాదం ఉందని, దీంతో భువనగిరి పట్టణంలో మంచినీటి సరఫరాకు



తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉ ందని పేర్కొన్నారు.హైదరాబాద్ నుంచి వచ్చే నీటి ఒత్తిడి కారణంగా ఎయిర్ లీక్ ట్యాంక్ సామర్థ్యా న్ని మించి నీరు చేరి ఓవర్‌ఫ్లో అవుతూ ప్రతిరోజూ పెద్దఎత్తున తాగునీరు వృథా అవుతోం దన్నారు. అదేవిధంగా పట్టణంలోని



పలు ప్రాంతాల్లో పైప్‌లైన్ లీకేజీలను సకాలంలో మరమ్మతు చేయకపోవడంతో వేల లీటర్ల నీరు వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలానికి ముందే మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించి తీర్మానం చేయాలని, అవసరమైతే 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించి పైప్‌లైన్‌కు రక్షణ గోడలు, మరమ్మతులు చేపట్టాలని కోరారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ అధికారులు, మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకుని పట్టణ ప్రజలకు ఎలాంటి మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# ట్రిపుల్ ఆర్ భూ సేకరణలో అవకతవకలపై కలెక్టర్‌కు వినతి

**యాదగిరిగుట్ట జూన్ 22 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ ప్రక్రియలో భారీ అవకతవకలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయమై మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ కర్రె వెంకటయ్య బాధితులతో కలిసి కలెక్టరుకు సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ..మల్లాపురం సర్వే నెంబర్ 438లో కురుమ కులస్తులకు చెందిన సుమారు 250 ఎకరాల భూమిలో 15 ఏళ్ల క్రితమే 'టీ వెంచర్' పేరుతో లేఅవుట్ చేసి ప్లాట్లను విక్రయించారు. ఇందులో ప్రస్తుత సర్పంచ్ మంగ సత్యనారాయణ కుటుంబ సభ్యులకు చెందిన భూములను సైతం పలు డాక్యుమెంట్ల ద్వారా విక్రయించారు. గతంలో భువనగిరి ఆర్డీఓగా పనిచేసిన కిష్టప్ప జీవో నెంబర్ 38ఈ, ద్వారా వీరికి హక్కు పట్టాలు కల్పించగా, వీటిపై నవాబు కుటుంబ సభ్యులు హైకోర్టులో వేసిన దావా ప్రస్తుతం విచారణలో ఉంది. వెంచర్ లేఅవుట్



సమయంలో నిబంధనల ప్రకారం 10 ఎకరాల స్థలాన్ని మల్లాపురం గ్రామపంచాయతీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ట్రిపుల్ ఆర్ నిర్మాణం సరిగ్గా ఈ గ్రామపంచాయతీకి కేటాయించిన 10 ఎకరాల స్థలంలోంచే గ్రామపంచాయతీ స్థలాన్ని వెళ్లింది, కాపాడాల్సింది పోయి, ప్రస్తుత సర్పంచ్ మంగ సత్యనారాయణ తన కుటుంబ సభ్యుల స్థలం గుండా రోడ్డు వెళ్తేందంటూ యాదగిరిగుట్ట ఎంఆర్డీఓకు రూ. 20 లక్షల లంచం ఇచ్చి కలెక్టర్ కు తప్పుడు నివేదిక పంపించారని కర్రె వెంకటయ్య ఆరోపణలు చేశారు. గతంలో ప్లాట్లు కొనుగోలు చేసిన కస్టమర్ల పేర్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాకపోవడంతో, పాత యాజమాన పేరిట మళ్లీ పాస్ పుస్తకాలు రావడం ఈ వివాదానికి కారణమైందని తెలిపారు. ఈ గందరగోళాన్ని ఆసరాగా చేసుకుని టీ వెంచర్ యాజమాన్యం, సర్పంచ్ కుటుంబం కుమ్మక్కయ్యారని.. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలోనే ఒప్పందాలు కుదుర్చుకుని, వచ్చే పరిహారంలో సగం వాటా ఎమ్మెల్యేకు, సగం సర్పంచ్ కుటుంబానికి పంచుకునేలా డీల్ చేసుకున్నారని వినతిపత్రంలో ఆరోపించారు. ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోయిన మధ్యతరగతి వినియోగదారులకు, అలాగే గ్రామపంచాయతీ ఆస్తికి న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# జులై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీ జెండా ఎగరేయాలి

- జిల్లా అధ్యక్షుడు రావుల బాబు

**మహేశ్వరం జూన్ 22 వార్త వేదిక సూర్య** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, మహేశ్వరం మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.

గో టు విలేజ్ ప్రతి మాదిగ పల్లెకు తరలండి,జులై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించడి అని ఎం ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,రావు గల బాబు మాదిగ, మహేశ్వరం మండల్ ఇన్చార్జి బక్కని రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, ఆదేశాల మేరకు విద్యా , సంస్థగత నిర్మాణం , జెండా ఆవిష్కరణల కోసం మాదిగ పల్లెల్లోకి ప్రతి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు వెళ్లి అక్కడి మాదిగ యువతను చైతన్యం చేసే విధంగా ముందుకు సాగాలని...ఎస్సీల వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, నాయకత్వంలో 30 ఏళ్ళ



పోరాటం చేసి వర్గీకరణ సాధించుకున్నామని ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన జాతి బిడ్డలు అందిపుచ్చుకునేలా మహేశ్వరం మండలంలోని ప్రతి గ్రామంలో చైతన్య సమావేశాలు ఏర్పాటు చేయాలని అన్నారు,

అదేవిధంగా మాట్లాడుతూఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం జులై 7 ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు జరిపించి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు రావు గళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల్ ఇన్చార్జి బక్కని రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మండల్ కార్యదర్శి నడికూడా అర్జున్ మాదిగ,వర్కల కుమార్ కిరణ్ కుమార్,పెండ్యాల మల్లేష్,కొండని చందు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# పాటిమట్లలో బడిబాట




**మోత్కూరు, జూన్ 22 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల సంయుక్త ఆధ్వర్యం లో గ్రామస్తుల సహకారంతో పాటిమట్ల ఎక్స్ రోడ్డు వద్ద బడిబాట కార్య క్రమం నిర్వహించారు. ఈ బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు,వారి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని చిన్నారుల తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కురిమేటి యాదయ్య ,బూడిద ప్రవీణ్,గనగాని యాదగిరి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ప్రవీణ్ కుమార్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎం లింగమల్లు, సిహెచ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు..




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**